# సంగ్రహణాత్మక మదింపు - 1 (2021 - 22)
## ప్రథమ భాష - తెలుగు

తరగతి : 10 ]   (గరిష్ఠమార్కులు : 100)   [ సమయం : 3.15 ని॥లు

విద్యార్థులకు సూచనలు :

1. ప్రశ్నపత్రంలో మూడు విభాగాలు ఉంటాయి.
2. ప్రశ్నపత్రం చదువుకోవడానికి 15నిమిషాలు, జవాబులు రాయడానికి 3గం॥ సమయం ఉంటుంది.
3. అన్ని ప్రశ్నలకు సమాధానాలు సమాధానపత్రంలోనే రాయాలి.
4. సమాధానాలు స్పష్టంగా, గుండ్రంగా రాయాలి.

### విభాగం - 1

I. అవగాహన - ప్రతిస్పందన (32 మార్కులు)

1) కింది పద్యాలలో ఒకదానికి ప్రతిపదార్థం రాయండి. 8మా॥

మా సర్దారుఁడు తొందరన్ బడి యసన్మార్గంబునన్ బోయె, నీ
దోసంబున్ గని నొచ్చుకోకు, నినుఁ జేర్తున్ నీ గృహం బిప్పుడే,
నా సైన్యంబును దోడుగాఁ బనిచెదన్, నాతల్లిగాఁ దోడుగా
దోసిళ్లన్ నడిపింతు; నీ కనులయందున్ దాల్మి సారింపుమీ!

(లేదా)

తన దేశంబు స్వభాష నైజమతమున్ అస్మత్సదాచారముల్
తన దేహాత్మల నెత్తెఱంగున సదా తానట్లు ప్రేమించి, త
ద్ఘనతావాప్తికి సాధనంబులగు సత్కార్యమ్ములన్ జేయఁగా
ననువౌ బుద్ధి యొసంగుమీ ప్రజకు దేవా! భక్త చింతామణీ!

[ Turn Over

2) ఈ కింది పద్యాలలో ఒకదానిని పాదభంగం లేకుండా పూరించి, భావాన్ని రాయండి. 8మా॥

"ఆ-యేమీ ? యొక రాణివాసమును ..........................

..........................................................................

..........................................................................

.................................... యౌద్ధత్య మోర్వన్ జుమీ"

(లేదా)

జాతుల్సెప్పుట, సేవచేయుట ..................................

..........................................................................

..........................................................................

.......................................................... శ్రీకాళహస్తీశ్వరా!

3) రామాయణంలోని ఒక కాండ నుండి ఇచ్చిన కింది సంఘటనలను వరుసక్రమంలో రాయండి. 8మా॥

అ) సీత రాముని వెంట అరణ్యానికి వెళ్ళడానికి నిశ్చయించుకుంది.

ఆ) శ్రీరామ పట్టాభిషేకం కోసం అయోధ్య తనను తాను అలంకరించుకుంది.

ఇ) శ్రీరాముని ఎడబాటుకు దశరథుని మనసు కకావికలమైంది.

ఈ) కైక తన రెండు వరాలను గురించి చెప్పింది.

4) కింది అపరిచిత గద్యాన్ని చదివి ప్రశ్నలకు సమాధానాలు రాయండి. 8మా॥

వీరేశలింగం, చిలకమర్తుల ఆశీర్వాదం పొందిన జాషువా తన సాహితీ తపస్సుని అణగారిన వర్గాల శ్రేయస్సుకై ఉపయోగించారు. వారు కోల్పోయిన విలువైన జీవితాన్ని తిరిగి పొందేలా కృషి చేశారు. మనిషిని మనిషి నుంచి విడదీసే సాధనాలను గర్హించిన 'గబ్బిలము' నరుడిని కష్టపెట్టి నారాయణుని కొల్చే అధర్మాన్ని ఖండించింది. కాళిదాసు మేఘసందేశాన్ని దృష్టిలో ఉంచుకొని వీరి రచన సాగింది. గాంధీ విధానాన్ని పూర్తిగా విశ్వసించిన ఈ నవయుగకవిచక్రవర్తి గుఱ్ఱం జాషువా గబ్బిలము ద్వారా 'తుకతుక ఉడికే అశ్రుసందేశాన్ని' పంపించాడు.

[ Contd... 3rd

ప్రశ్నలు:

అ) జాషువా తన సాహితీ తపస్సుని దేనికొరకు ఉపయోగించారు?

ఆ) గాంధీ విధానాన్ని పూర్తిగా విశ్వసించినది ఎవరు?

ఇ) గబ్బిలము కావ్యం దేనిని అధర్మమని ఖండించింది?

ఈ) పై పేరా ఆధారంగా ఒక ప్రశ్న తయారు చేయండి.

## విభాగం - 2

## II. వ్యక్తీకరణ - సృజనాత్మకత (36 మార్కులు)

**కింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాలలో సమాధానాలు రాయండి.** **3×4=12**

5) 'మాణిక్యవీణ' పాఠ్యభాగ కవి జీవిత విశేషాలను తెల్పండి.

6) 'శతక మధురిమ' పాఠం ఆధారంగా 'శతకం' అనే సాహిత్య ప్రక్రియను వివరించండి.

7) 'మంథర' పాత్ర స్వభావాన్ని రాయండి.

**ఈ కింది ప్రశ్నలకు 8 నుండి 10 వాక్యాలలో సమాధానాలు రాయండి.** **3×8=24**

8) 'పల్లెటూళ్ళు ప్రశాంత జీవిత సౌఖ్యానికి పుట్టిళ్ళు' దీన్ని సమర్థిస్తూ సమాధానం రాయండి.

**(లేదా)**

'అర్థనాశం, మనస్తాపం, గృహమందలి దుశ్చరితం, వంచనం, పరాభవం' - ఈ పదాల గురించి మీరు ఏ రకంగా అర్థం చేసుకున్నారో సోదాహరణంగా రాయండి.

9) సీతారామ కల్యాణాన్ని గురించి రాయండి.

**(లేదా)**

శ్రీరాముడు వనవాసం వెళ్ళడానికి గల కారణమేమి?

10) పేదలకు దానం చేయటంవల్ల మనం పొందే మేలును గురించి తెలియజేస్తూ మిత్రునికి లేఖ రాయండి.

**(లేదా)**

చూడాకర్ణుడు, వీణాకర్ణునికి మధ్య జరిగిన మాటలను సంభాషణ రూపంలో రాయండి.

## విభాగం - 3

**III. భాషాంశాలు (32 మార్కులు)**

11) మకరంద బిందు బృంద రసస్యందన మందరమగు మాతృభాషయే 2మా॥

ఈ వాక్యంలో అలంకారాన్ని గుర్తించండి.

**12) కింది పద్యపాదానికి గణ విభజన చేసి ఏపద్య పాదమో రాయండి.** 2మా॥

ఆ-యేమీ? యొక రాణివాసమును బుణ్యావాసమున్ దెచ్చినా

**13) కింది ప్రశ్నలకు సూచించిన విధంగా జవాబులు రాయండి.**

అ) అక్క కన్నుఁగవకు కాటుక పెట్టుకుంది. గీత గీసిన పదానికి అర్థం రాయండి. 1మా॥

ఆ) చదువుకొనే చోట సద్దు చేయకూడదు. 1మా॥

గీత గీసిన పదానికి అర్థం గుర్తించి విడిగా రాయండి

ఎ) శుభ్రం బి) మౌనం సి) అరవడం డి) శబ్దం

14) అ) ఎలుకలు వివరంలో జీవిస్తాయి. 1మా॥

గీత గీసిన పదానికి పర్యాయపదం రాయండి.

ఆ) దేహం శక్తివంతంగా ఉంటే, ఆలోచన సమర్థవంతంగా ఉంటుంది. 1మా॥

గీత గీసిన పదానికి పర్యాయపదాన్ని గుర్తించి విడిగా రాయండి.

ఎ) ఇల్లు, నికేతనం బి) తనువు, శరీరం

సి) తరువు, చెట్టు డి) అద్రి, గిరి

15) అ) ధర్మము తప్పి ప్రవర్తించకూడదు. 1మా॥

గీత గీసిన పదానికి వికృతి పదం రాయండి

[ Contd... 5th

ఆ) తనకు గౌరవం లేని చోట ఉండరాదు. 1మా॥

గీత గీసిన పదానికి వికృతి పదం గుర్తించి విడిగా రాయండి.

ఎ) గారవం బి) విన్నాణం సి) గీము డి) గౌనం

16) అ) మన జతనమును బట్టి ఫలితం ఉంటుంది. 1మా॥

గీత గీసిన పదానికి ప్రకృతి పదం రాయండి.

ఆ) మంచి గొనములు అలవరచుకోవాలి. 1మా॥

గీత గీసిన పదానికి ప్రకృతి పదం గుర్తించి రాయండి.

ఎ) గుణములు బి) లక్షణాలు సి) అలవాట్లు డి) విధానాలు

17) ఎంతటివారికైనా మదోన్మాదం పనికిరాదు. గీత గీసిన పదాన్ని విడదీసి రాయండి. 1మా॥

18) **'మనః+హరం'** సంధి పదాలను కలిపి రాయండి. 1మా॥

19) మేమంతా కష్టపడి చదువుకుంటున్నాము.. 1మా॥

(గీత గీసిన పదంలోని సంధిని గుర్తించి విడిగా రాయండి)

ఎ) ఇత్వ సంధి బి) సవర్ణదీర్ఘ సంధి

సి) అత్వ సంధి డి) ఉత్వ సంధి

20) మూర్ఖులు నీచవాక్యాలు పలుకుతారు. 1మా॥

గీత గీసిన పదానికి విగ్రహ వాక్యాన్ని రాయండి.

21) వీరేశలింగం వితంతువివాహాలు ప్రోత్సహించారు. 1మా॥

గీత గీసిన పదం ఏ సమాసమో రాయండి.

22) కింది పదాలలో ద్విగు సమాస పదాన్ని గుర్తించి విడిగా రాయండి. 1మా॥

ఎ) చిక్కనిపాలు బి) మదోన్మాదం

సి) నాలుగు గీతలు డి) యథాశక్తి

23) కరోనా వైరస్ వలన అనేకమంది కాలధర్మం చెందారు. 2 మా॥

(ఈ వాక్యంలో జాతీయాన్ని గుర్తించి రాయండి)

24) 'కళ్ళల్లో నిప్పులు పోసుకొను'

ఈ జాతీయాన్ని ఉపయోగించి సొంతవాక్యాన్ని రాయండి. 2 మా॥

25) 'నూరిపోయు' ఈ జాతీయం ఏ సందర్భంలో ఉపయోగిస్తారు. 2 మా॥

**క్రింది ప్రశ్నలకు సూచించిన విధంగా జవాబులు రాయండి.**

26) చంపకవతి యను పట్టణము గలదు 1మా॥

**ఈ వాక్యానికి సరిఅయిన ఆధునిక భాషాపరివర్తనం గుర్తించి రాయండి.**

ఎ) చంపకవతి అనే పట్టణం లేదు.

బి) చంపకవతి అనే పట్టణం ఉండకూడదు.

సి) చంపకవతి అనే పట్టణం ఉంది.

డి) చంపకవతి అనే పట్టణం ఉండదు.

27) రైతులకు తమ కష్టఫలం దక్కుతుంది.

(వాక్యానికి వ్యతిరేకార్థక వాక్యం రాయండి) 1మా॥

28) కింది పదాలలో వ్యతిరేకార్థాన్ని ఇచ్చే క్రియను గుర్తించి రాయండి. 1మా॥

ఎ) చదివినా బి) దుఃఖించక సి) రాస్తూ డి) తిని

29) శివాజీ యవనకాంతను గౌరవించాడు. 1మా॥

(ఈ కర్తరి వాక్యాన్ని కర్మణి వాక్యంగా మార్చి రాయండి)

[ Contd... 7th

30) చిన్నయసూరి నీతిచంద్రికను రచించాడు.

(ఈ వాక్యం కర్మణి వాక్యంగా ఇలా ఉంటుంది) 1మా॥

నీతిచంద్రిక చిన్నయసూరిచే ...................... ఖాళీని పూరించండి.

31) సునీత బాగా పాడగలదు. - ఇది ఏ రకమైన వాక్యమో రాయండి. 1మా॥

32) 'మాస్కు లేకుండా బయటకు రాకూడదు'.

ఇది ఏ రకమైన వాక్యమో రాయండి. 1మా॥

33) మాధవి చదువుతూ ఆలోచిస్తుంది. 1మా॥

ఇది ఏ రకమైన సంశ్లిష్ట వాక్యమో గుర్తించి విడిగా రాయండి.

ఎ) చేదర్థకం బి) శత్రర్థకం సి) అప్యర్థకం డి) క్త్వార్థకం